


"ఈ వెధవాయ్ సినిమాకే ఉడాయించేసుంటాడు, అనుమానం లేదు" అని కొడుకుని తిట్టుకుంది జానికమ్మ, ఒంటరితనాన్ని భరించలేక.

నీ వొంటరి దానవా? అరగంటకోమాటు ఊఁ కొట్టడానికీ, గంట కోమాటు పలకరించడానికీ నేన్లేనూ!? —అన్నట్టు తొమ్మిది కొట్టింది గోడ గడియారం.

"మరైతే ఇంకేం? అనుమానమే లేదు. ఏమంటావు?" అన్నట్టు గడియారంకేసి చూసింది జానికమ్మ.

"లేదు, లేదు" అన్నట్టు లోలకం అటూ, ఇటూ ఊగుతూ కనిపిస్తే, మరో అరగంటవరకూ నేను మూగదాన్నే గదా? అన్నట్టు మౌనం వహించింది గోడ గడియారం.

"వెళ్ళుండడేమోలే. అయినా, నేను చెప్పలే? — ఒంటరిగా బిక్కు బిక్కుమంటూ నేనుండలేన్రా అబ్బాయ్. పెందలాడే వచ్చేసెయ్—అని. మరింత వరకూ రాలేదంటే!? వెళ్ళే ఉంటాడు. సినిమాకే వెళ్ళుంటాడు. ఆయన ఊళ్ళో లేకపోతే చాలు, వీడిలా పేట్రేగిపోతున్నాడు. మామూలేగా? అయినా, సినిమా అంటే ఎందుకు వీడి కింత పిచ్చి? సిగరెట్లు కూడా తగలేస్తున్నాడు వెధవ? లేకుంటే వాడి పంట్లాం జేబులో అగ్గిపెట్టెందుకుండాల్సొచ్చింది? అదేమంటే అడిగితే లేదని బుకాయిస్తాడే, వెధవాయ్! పైగా, రాత్రి కరెంటు పోయినప్పుడు కొవ్వొత్తి వెలిగించలేదూ! అప్పుడొచ్చిన దొరకపున జేబులో పెట్టుకున్నానూ— అంటూ గారెదాటు. ఏమండీ, వీడు మీరు లేనప్పుడల్లా సినిమాలు చూస్తున్నాడు. పైగా సిగరెట్లొకటి నేర్చినట్టు నాకనుమానం. కాస్త మందలించండీ అంటే ఆయనొక జడపదార్థం! పోనీయవే, ఇలాంటి చిన్న చిన్న విషయాల్లో ఈ రోజుల్లో కుర్రకారుతో జోక్యం చేసుకోకూడదు — అంటారే గాని, పల్లెత్తు మాటనరే!? ఒక్కగానొక్క కొడుకని అమిత గారం! నాకు మాత్రం వాడొక్కడే గాదూ? ఈవేళ సినిమా అంటాడు. సిగరెట్లు కాలుస్తున్నాడు. సందేహమే లేదు. రేపు పేకాడగలడు. ఆ వెనక ఇంకేమైనా చేయగలడు. చదువు మానేస్తానంటే, నీ ఇష్టం — అని వాణ్ణొదిలేయమనేనా? ఒక ఉద్యోగమూ అనరు, సద్యోగమూ అనరు. పోనీ, వాణ్ణొక ఇంటివాణ్ణి అయినా చేయరండంటే ఉలుకూ లేదు, పలుకూ లేదు. పెళ్ళాం ఉంటే వాడింటి పట్టున ఉండడా? ఉండకపోయాడు పో, దాని మొగుణ్ణదే దిద్దుకుంటుంది, నాకెందుకుగాని. అదైనా నాకు తోడుగా ఉంటుంది. గదా? . ." అని పరిపరి విధాల ఆలోచిస్తోంది జానికమ్మ. బయట పిండారబోసినట్టు వెన్నెలగాని లేకుంటే ఈపాటికి కాస్త మరింత భీతిల్లి పోవును.

"ఏమిటో, బాబూ, ఈ అంకంత కొంపలో నేనుండలేను. మీరు లేనప్పుడు వాడేం ఆగడం చేస్తున్నాడో మీకేం తెలుస్తుంది? ప్రతిరోజూ తొమ్మిదింటికో, పదింటికో రావడం. ఏమిరా ఎన్ని చెప్పినా నీ విలాగ?... అంటే ఒక రోజు సినిమా అంటాడు; ఒకరోజు స్నేహితుడు కలిశాడనే — అంటాడు. ఇంకో రోజు ఏదో మీటింగుంది, బ్రహ్మాండమైన బహిరంగసభ—నీకేం తెలుస్తాడే గాని నాకున్న భయం గురించి పట్టించుకోడు. వేరే ఇల్లేదైనా చూడండంటే, సొంత ఇల్లుండుకుని అద్దె కొంప ఎవరైనా వెతుక్కుంటారా? అని ఆయన పెట్టుకు ఆయన గదమాయిస్తాడు. వాడో? వాడి మట్టుకు వాడూ గేలి చేస్తాడు. పాతికేళ్ళుపైగా ఈ ఇంట్లోనే కాపరం చేశావు గదమ్మా? నీ కిప్పుడు కొత్తగా భయమెందుకు పుట్టిందే? అని హేళనగా అడుగుతాడు. నేను కొత్తగా కాపరానికొచ్చిన రోజుల్లో వంటే అత్తమామలున్నారు. ఆడపడుచులున్నారు. ఇల్లు కలకల లాడుతూండేది. ఈ లోగిలికి సరిపడా జనం ఉన్న రోజుల్లో ఏ భయమూ ఉండేది గాదు. ఇప్పుడెవరున్నారు గనక?"

"ఊఁ!" అంది గోడ గడియారం.

"ఏమిటప్పుడే తొమ్మిదిన్నరే!? అయితే, వాడు సినిమాకే వెళ్ళుండి. రానియ్, చెబుతాను వాడి పని." తిట్టుకుంది జానికమ్మ.

లేచి భోజనం చేద్దామంటే లేవలేక పోతూంది జానికమ్మ. ఇంకెంత? పది, పదిహేన్నిమిషాల్లో రాడూ? వాడితోనే సరి, తినొచ్చు — అనుకుంది.

బి. కామ్. పాసయాడు జానికమ్మ కొడుకు ఆదినారాయణ. ఎమ్.కామ్. చదువుతానని వాడూ అడగలేదు; పోతావేట్రా అని ఆయనా అడగలేదు. తా నడిగింది, 'ఏరా, పెద్ద డిగ్రీ తీసుకుంటే మంచిది గాదూ' అని. దానికి వా డేమన్నాడు? ఇంట్రెస్టు లేదట--ఇంట్రెస్టు! ఈయన గారో!? ఆ డిగ్రీ చాల్లేవే నా పలుకుబడితో ఎల్. ఐ. సి. లో వాడికి ఉద్యోగమే దొరక్కుండా పోతుందా— అంటా రీయన అనడమేగాని చూసిందీ లేదు, ఏడిసిందీ లేదు. పైగా వాడు చెడిపోతున్నట్టున్నాడు చూడండీ అంటే, అబ్బో!!? — పది కొట్టిందాకా మెలకువగా కాసేపు,

కొడుకుని కాసేపు తిడుతూ ఉంటూ కూర్చుంది జానికమ్మ.

"ఏమి టప్పుడే పదే!? అయితే, వీ సెన్మా వట్టా? కొంపదీసిగాని వీడు క్లబ్బుల కలవాటు పడ్డేదుగదా!? అబ్బే, అలాగై ఉండదు. ఆ సినిమా ఏదోగాని ఇరవై రీళ్ళ పై బడిం దయ్యుంటుంది." సరి పెట్టుకుంది జానికమ్మ.

లేచి వెళ్ళి భోజనం చేద్దామా అంటే మనసొప్పడం లేదు. ఈ సొటు ఆయన కాంపునుండి రాగానే గట్టిగా చెప్పాలి.

రెండు, మూడు గ్రాసాసింపాటే వెరి గాలు.

"ఛీ— ఛీ! ఛేయ్!" అంటున్నాడు వాడెవరో.

"అయ్యో, వీడెవడో నే!" అని ఉలిక్కి పడింది జానికమ్మ. "ఏమై ఉంటా డబ్బా? ఎక్కడి కెళ్ళినట్టు? సినిమాకే వెళ్ళింటే ఇం తాలస్యమెందుకు!?" అనుకుంటుండగా పదకొండు కొట్టింది జానికమ్మ నేస్తం.

టున్నావా. ఏమిటి సంగతి ఇది?" అన గడియారాన్ని నిందిస్తున్నట్టుగా ఇంటినిండా నిశ్శబ్దం ఆ రిక్షాల్లోని మనుషులు మాట్లాడుకుంటూ వెళ్ళడం వినిపించింది.

రైలు దిగి, బయటి కొచ్చి, రిక్షాలు కుదుర్చుకొని తన ఇల్లు దాటడానికి పదిక నిమిషాలు ఈజీగా పడుతుందని అప్పుడు గుర్తు కొచ్చింది జానికమ్మకు.

# అనుమానాలు అసలు నిజం

మరీ ఇంత ఆగడమా? తనైనా పూసుకోకపోతే లాభంలేదు. లక్షణమైన పిల్లను చూసి ముడిపెడితేగాని వీడు సర్దైన త్రోవకు రాడు. త్వరగా రారా, బాబూ, అని మరీ మరీ చెప్పానా? ఏదీ? విన్నాడా? ఏం స్నేహితులో ఏం పాడో!? వాళ్ళసలు సరియైన వాళ్ళు అవునో కాదో!? దుష్ట సాంగత్యమైతే కొంప అంటుకోదూ!? అనుకుంటూ వెన్నెలే గనక ప్రహరీగోడ మీదనుండి బయట రోడ్డు మీదికి దృష్టి సారించింది జానికమ్మ.

ఎవరో వస్తున్నారు — వాడే అనుకుంది.

వా డెవడో దాటెళ్ళిపోయాడు.

ఏమైన ట్టే వెధ..!? —

పదిన్నరో! — అంది గడియారం.

అయ బాబోయ్ — అనుకుంది జానికమ్మ. కొంపదీసి గాని వే ననుకున్నట్టే వీడుగాని ఏ క్లబ్బుకో —— అనుకుంటుండగా, ఒక రిక్షా రావడం కనుపించింది. ఇంకేం? వాడే అయ్యుంటాని — అనుకుంది.

కాదు కాదంటూ మలుపు తిరుగుతూ రిక్షావాడు మోగించిన గంట చెప్పింది.

"ఇదేం, పిచ్చి!?" అనుకుంటుండగా మళ్ళీ ఆ పోస్టు మోగని ఏదో రావడం కనిపించింది. "అదుగో, వాడే!" అనుకుంది.

ఇం తాలస్యమయాక విధులెంట తిరగడం సహించం — అన్నట్టు

ఓరి నాయనో! — అని భయపడింది జానికమ్మ.

"కొంపదీసి వీడుగాని ఏ తాగుడో మరగలేదు గదా!? తెగతాగి ఒకవేళ ఇంటికి రావడానికన్నా భయపడి ఎక్కడైనా ఉండిపోయాడా?" ఆలోచనలు పెద్ద లోపి పట్టాయి. "అబ్బే, నా బాబు అలాంటివాడు కాడు. పిచ్చి వన్నాసి. కాంపునుండి వాళ్ళ నాన్న తిరిగొస్తే మళ్ళీ ఛాన్సు దొరకదని ఇదే వంక అదేవంకంటూ రెండో ఆటకి చెక్కేసుంటాడు. అమ్మకేం భయంలే—వెన్నెలేగదా అనుకుంటాడు. అయినా, నాకేం భయం? ఇంకో అర గంట పోతే ఐట్నుంచొచ్చి బండి, మరో అర గంటకి ఇట్నుంచొచ్చి బండి, వచ్చే పోయే జనంతో—ఓహ్! పన్నెండున్నర దాకా రోడ్డు సందడిగానే ఉంటుంది. అవిగో— నాలుగు రిక్షాలు! స్టేషనుకే గాబోలు." రోడ్డంట పోయే రిక్షాలని లెక్కబెడుతూ కూర్చుంది జానికమ్మ.

రైలింజను కూతలో పదకొండున్నర కొట్టడం జానికమ్మకు వినబడ లేదు. ఇంజను కూతనూ ఆమె గమనించలేదు.

స్టేషను వేపునుండి వస్తున్న రిక్షాలు రెండు జానికమ్మ కళ్ళబడ్డాయి. ఖాళీ రిక్షాలై ఉంటాయి. ఏదీ ఇంకా పదకొండున్నర కాందే!? అప్పుడే రైలెలా గొచ్చుంది!? అనుకుంటూ గడియారం కేసి చూసింది జానికమ్మ.

ఐదు నిమిషాలు తక్కువ పన్నెండు.

"ఓసి ముండా! నీవు ఫాస్టు పరిగెడు

"అయితే, నువ్వే రైటన్నమాట!" అని మళ్ళీ గడియారాన్ని చూసింది.

"ఔను, ఔను, ఔను...." అని పన్నెండు మార్లు చెప్పింది గడియారం.

"రైటే" అంటూ స్టేషనుకు చేరుతూ కూసిన రెండో రైలు పట్టిన్నె చేసింది టైము కరెక్టని.

"ఇంకో అరగంట పోతే ఏసందడీ ఉండదు. అనుమానం లేదు వాడు రెండో ఆటకే వెళ్ళుంటాడు" అని నిశ్చయం చేసుకున్న జానికమ్మ, గుమ్మంలో నుండి లేచి లోపలికి వెళ్ళి తలుపు గడియ పెట్టింది. మళ్ళీ రెండో గంటదాకాని రైళ్ళు లేవు. అందుకని ఆ వీధిలో సందడుండదు.

ఇక ఆ పూటకు తాను ఎంగిలి పడకూడ దనుకుంది జానికమ్మ. వాడొస్తే నీ మూలంగా నే నీ పూటకి పస్తు అని చెప్పి వాణ్ణి నొప్పించాలనుకుంది.

మంచం మీద వాలిన జానికమ్మకు కళ్ళు మూతలు పడలేదు. రకరకాల ఆలోచనలతో కాలం గడపసాగింది. మళ్ళీ ఠంగ్ కొట్టింది గడియారం.

"అప్పుడే ఒంటి గంటా!?" అని అటుకేసి చూసింది. కాదు, పన్నెండున్నర.

తరవాత ఒంటిగంట.

తరవాత ఒంటిగంటన్నర!

"ఏమిటి, ఇదేం పోగాలం? నీ పిపు టు

**జైరాజ్**

ఇంటికెళ్ళే రాదా? వస్తాళ్ళే. ఏ పూటపు వాటుకైనా వెళ్ళాడేమో!"

రెండు!!

ఆదినారాయణ అంటపు లేడు.

"కొంపదీసి వీడు బజారు ఎంగిలిళ్ళి గాని మరిగాడా!? అమ్మో! అలాగ్గా నయితే ఇంకేమున్నా ఉంది!?" అలాటి ఊహలతో ఆమె బుర్ర వేడెక్కి పోయింది.

రెండున్నర.

తలుపు కొట్టిన చప్పుడు.

"పెద్దాటి కెళ్ళు టాడు — వెధవ! ఏరా, వెధవాయ్! ఈ వేళప్పుడా రాగం! ఈ మాటు మీ నాన్నగార్ని రానియ్, నిజం చెప్పేస్తాను" అని గట్టిగా అంటూ తలుపు దగ్గర కెళ్ళింది జానికమ్మ.

"జానకీ, నేను" అంటున్న వెంకట్రామయ్య స్వరం విని, "మీరా? ఈ బండి కొచ్చారా?" అంటూ తలుపు తీసింది.

"అవును గాని, వా డింటికి ఇంకా రాలేదా!? ఇన్నాళ్ళూ నీవు చెబితే ఏదో సినిమాకంటూ పోతున్నాడు గాని, రాత్రిళ్ళు బయటెక్కడో జాగారం చేస్తున్నాడని నే ననుకోలేదు. అయితే నేను లేనప్పుడల్లా రోజూ వాడిలా నేనా?" అని ప్రశ్నించాడు వెంకట్రామయ్య.

"అందుకని దూ నేను మీతో నొక్కి కుంటున్నది?" అని కన్నుల్లో చెప్పా అబద్ధమాడింది జానికమ్మ, భర్తను ఉద్రేక పరచాలని.

"రానియ్, చెబుతా" అన్నాడు వెంకట్రామయ్య.

ముందర్నిగాని మరిగాడేమో అన్న సందేహం కూడా వెలిబుచ్చింది జానికమ్మ.

మండిపోయాడు వెంకట్రామయ్య.

తెల్లగా తెల్లవారినా రాలేదు ఆదినారాయణ.

తెల్లవార్లూ జాగరం చేశారు భార్యాభర్తలు.

కొడుకు రాకకోసం ఇద్దరూ కోపంగా ఎదురు చూస్తున్నారు.

రిక్షా ఒకటొచ్చి వాళ్ళ ప్రహరీకి అవతలగా ఆగడం ఆ దంపతు లిద్దరూ చూడలేదు. ప్రహరీ గేటు తెరుచుకొని లోపలి కొస్తున్న ఆదినారాయణ వాళ్ళ కళ్ళబడటంతో ఇద్దరూ ఒకేమాటు అందుకున్నారు.

"ఏరా, వెధవా, ఇప్పటికి తెల్లారిందా? ఎన్నాళ్ళనుంచి నీ వ్యవహారం? అప్పుడే ముదిరిపోయావా? ఎక్కడి కెళ్ళావు?" అన్నాడు వెంకట్రామయ్య.

"నీ ఆగడాలన్నీ మీ నాన్నకి చెప్పకుండా ఉంటే ఈ వేళటికిలా తయారయ్యావా? ఎన్నాళ్ళని చెప్పకుండా ఉంటాననుకున్నావు? నేను ఒంటరిగా భయపడుతూ ఉంటానన్న జ్ఞానమైనా లేకపోయిందట్రా?" అంది జానికమ్మ.

బిత్తరపోతున్నాడు ఆదినారాయణ.

అంతలో కుంటుకుంటూ ప్రహరీ గుమ్మంలో ఎంటరైన వ్యక్తిని చూసి ఆశ్చర్యపోయి, "అయ్యా, తమరా? రండి, దయచేయండి" అని ఆయ నుద్దేశించి పలికి, "పోరా పో, నీ పని ఇప్పుడు గాదు, తరవాత" అని కొడుకుని గదిమాడు వెంకట్రామయ్య.

జానికమ్మ కొత్త వ్యక్తిని చూసి తలుపు చాటు కెళ్ళిపోయింది.

ఆదినారాయణ బెదురుతూ, బెదురుతూ తల్లికేసిచూస్తూ లోపలికి పడిపోతే, "ఊఁ, పదు లోపలికి. ఆ పెద్దాయన వెళ్ళనియ్, ఆ తరవాతుంది నీ పని" అంటూంది జానికమ్మ.

ఆ వచ్చినాయన శ్రీహరిరావు. వెంకట్రామయ్య ఫీల్డాఫీసరుగా ఆయన్ని బాగా ఎరిగున్నవాడు. బిజినెస్ కోసం అనేక సార్లు ఆయన చుట్టూ తిరిగినవాడు.

"ఆఁ నేనేనోయ్! వెంకట్రామయ్య గారంటే ఇంకెవరో అనుకున్నాను. అవునేంగాని, మీ అబ్బాయా? అదేమిటి, వాడి మీద అంతలా విరుచుకు పడుతున్నారు మొగుడూ పెళ్ళా లిద్దరూ?" అవడిగాడు శ్రీహరిరావు.

"ఏదో లెండి, మా ఖర్మ! కుర్రకారు తెలవ, కుర్రకారు చేష్టలు. కాస్త గడ్డి ఉంచవద్దంటారా? అది సరే గాని, తమ రేం పని మీద వచ్చారో సెలవిచ్చారు గాదు. అదేమిటి? అలా కుంటుతున్నారేమిటి?" అని ప్రశ్నించాడు వెంకట్రామయ్య.

"కుంటుతున్నానా అంటే అక్కడి కదే ఒక పెద్ద అదృష్టమనోయ్? రాత్రి పరదాని, పౌరాణికం గదా, అందులో రంగుల్లో తీశారని 'దాన వీర శూర కర్ణ' సినిమాకి వెళ్ళాను. సెకండ్రాత్రి గదా— హాయిగా అలా నడిచిపోదాం ఇంటికని సినిమా వదిలాక కారు వదిలేసి బయలు దేరాను. సుమ్మటాల్లా ఎదిగున్నాయి రోడ్డు పక్క అశోక వృక్షాలు. ఒంటరిగా దాని నీడలో ఆదమరిచి నిద్ర పోతోంది గాబోలు ఒక కుక్క — చూడకుండా దాన్ని తొక్కాను. కరవడం కరవా జరిగింది. కండలు పీకినా పీకింది. పైగా అల్లంత దూరమెళ్ళి మొరుగుతోంది. తొడ కింద వేళ్ళాడేలా పీకింది. ఎక్కడో బలంగా కొరికి దించేసింది. పంచె రక్తంతో తడిసిపోయింది. అక్కడే కూలబడిపోయాను. ఏం జరిగింది, కరిచిందా? అన్నవారేగాని, దగ్గర నిలబడి ఏం జరిగిందీ చూసినవారు లేరు. నాకు కళ్ళు తిర్గడం కమ్మ నారంభించాయి. అంతలో ఒక మహానుభావుడొచ్చి నన్ను పరీక్షించి రిక్షా నొకదాన్ని పిలిచి, అందులో నన్నెక్కించడం వరకూ నాకు గుర్తు. ఆ తరవాత నాకు పూర్తిగా మైకం కమ్మేసింది. ఆయన కూడా — ఎవరోలే దారినపోయే దానయ్య అని ఊరుకుంటే, నేనిలా కుంటు కుంటూనైనా మీ ఇంటికి వచ్చేవాణ్ణి కానేమో! నా సంగతికేంగాని, మీ అబ్బాయి ఏంచేశాడేమిటి అంతలా కూకలేస్తున్నారు" అని మళ్ళీ మొదలెట్టొచ్చాడు శ్రీహరిరావు.

"అయ్యయ్యో, ఎంత పని జరిగిపోయిందండీ! ఏ డాక్టరు మందు ఇంజెక్షన్లు అవీ వేశారా?" అని ఆదుర్దా ప్రకటించాడు వెంకట్రామయ్య.

"వేశార్లేవయ్యా. మీ వాడి సంగతేమిటటా?"

"వాడి దేముంది లెండి. రాత్రంతా ఎక్కడో తిరిగి ఇప్పుడే, మీరొచ్చేముందే ఇంటికొచ్చాడు. నేను తెల్లారగట్నే కాంపు నుండొచ్చాను. నేను లేనప్పుడల్లా వీడిదే పదని ఈవేళే నా ఆవిడ చెబితే కుర్రాణ్ణి కూకలేస్తున్నా నంతే... జానకీ! వీరు శ్రీహరిరావుగారని మనవారే. భాగ్యవంతులు. నాకు అయిదారు పాలసీలు కూడా ఇప్పించారు. తొందరగా కాఫీ పెట్టు" అన్నాడు, చివర్లో భార్య నుద్దేశించి.

జానికమ్మ తలుపుచాటు నుండి ఇవతలి కొచ్చి శ్రీహరిరావుకి నమస్కరించి, "అలాగే" నంటూ లోనికి వెళ్ళబోయింది.

"ఇప్పుడే తాగి వచ్చానమ్మా కాఫీ గట్రా ఏమీ వద్దు. అద్సరేగాని మీకుర్రవాణ్ణి ఆయన సరా తిడుతుంటే, తల్లిగా నీవు వెనకేసుకు రావలసింది పోయి నీవు కూడా ఆయనతోబాటు అంతలా తిడుతున్నావేమిటి? ఏం చేశాడేం అబ్బాయి? అందలా చెడిపోయాడా?" అని అడిగాడు శ్రీహరిరావు. వయసులో చాలా పెద్దాయన గనక అలా చొరవచేసి అడగగలిగాడు.

"ఏమీ లేదండీ. ఆయన కాంపు వెళితే చాలు, వీడు సినిమా అంటూ జారిపోతాడు. రాత్రైతే ఏకంగా ఎక్కడో జాగరం చేశాడు" అన్నది జానికమ్మ.


"రాత్రేగాదు లెండి, రోజూ వాటే? అదే చెప్పండి" అన్నాడు వెంకట్రామయ్య.

"ఏమమ్మా?" అన్నాడు శ్రీహరిరావు.

"కాదండి. రాత్రొక్కసారే అలా చేసింది. రోజూ ఇలాగేనని ఆయనకు పురెక్కిస్తేగాని ఆయన పట్టించుకోరని అలా చెప్పాను." సంగతి చెప్పింది జానికమ్మ.

"అయితే, వాడు రాత్రే నన్ను పట్టి ఇంటికి రాంది?" అవడిగాడు వెంకట్రామయ్య.

"అవునండీ, వాడికి సినిమాపిచ్చి ముదిరి పోతోందండీ అంటే పట్టించుకున్నారుగారు. సిగరెట్లు ముట్టిస్తున్నాని




ఉమేష్ యోగదర్శన్ (2 వ భాగము)

రచయిత: యోగిరాజ్ శ్రీ ఉమేష్ చంద్రజీ

(ఇంగ్లీషు మరియు హిందీ ప్రతులు). వెల: రు. 30/— (పోస్టేజి రు. 4/- అదనము)

ఇది యోగమును గురించిన ఒక ఉత్తమ గ్రంథము. 'ప్రాణాయామం' (శ్వాస నిరోధము), మనోనిగ్రహం, ఏకాగ్రత, మననం మరియు 'సమాధి' (అధివ్యక్త స్థితి) యొక్క వివిధ స్థాయిల వంటి విషయములను గురించి తేటతెల్లమైన ఫోటోలను స్పష్టమైన బొమ్మలతో ఇస్తున్నది.

రచయిత యొక్క స్వానుభవం ఆధారంగా వ్రాయబడిన ఈ పుస్తకం ఎవరు కాని తమలోని "కుండలినీశక్తి"ని ఎట్లు మేల్కొల్పగలుగునది తెల్పుచున్నది.

శ్రీ రామతీర్థయోగాశ్రమం. వ్రాయండి లేదా విచ్చేయండి:

దాదర్ సెంట్రల్ రైల్వే స్టేషను సమీపమున, బొంబాయి-400014



# గురజాడ సంస్మరణ సంచిక ఆవిష్కరణ

దక్షిణ ఢిల్లీ ఆంధ్ర సంఘం వారు మహాకవి గురజాడ అప్పారావుగారిపై వెలువరించిన 'గురజాడ సంస్మరణ సంచిక'ను ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ టి. వి. ఆర్. తాతాచారి ఇటీవల జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆవిష్కరించారు.

లజపత్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి వచ్చిన వారికి స్వాగతం పలుకుతూ సంఘాధ్యక్షులు డాక్టర్ సి. వి. ఎస్. రత్నం 'గురజాడ సంస్మరణ సంచిక' శాశ్వతమైన విలువ కలిగిన దన్నారు.

ప్రధానోపన్యాసకులు శ్రీ బుర్రా వెంకటప్పయ్య ప్రసంగించారు.

సావనీర్ సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పల వేంకటేశ్వర్లు సంచికను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దిన కార్యకర్తలకు, గౌరవ సంపాదకులు శ్రీ ఎమ్. చలపతి రావు గారికి కృతజ్ఞతలు తెలిపారు.

సంపాదకవర్గం పక్షాన డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ సంచికను వెలువరించడంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యదర్శి శ్రీ పాండురంగరావు వందన సమర్పణ చేశారు. *

ఉండోయ్ అంటే వినిపించుకోపోతిరి. మొదట్లోనే వాణ్ణదుపులో పెట్టకుంటే వాడివేళ ఎక్కడో బయట జాగరం చేసేదాకా వస్తాడా?'' అన్నది జానకమ్మ. వాళ్ళ ధోరణిలో వాళ్ళు పడిపోయారు.

మధ్యన అతిథి ఉన్నాడని మరిచిపోయారు.

''ఏరా, ఆదినారాయణా, రాత్రి ఎక్కడికెళ్ళావు?'' అని కేకేశాడు వెంకట్రామయ్య.

భయపడుతూ, భయపడుతూ బయటికి వచ్చిన ఆదినారాయణ శ్రీహరిరావుని చూసి తల దించుకున్నాడు.

''ఆ మాట నన్నడగవయ్యా, వెంకట్రామయ్యా. నన్ను హాస్పిటల్‌కు చేర్పించిన మహానుభావు డెవరో కాదు; మీ ఆదినారాయణ్. స్పృహలో లేని నన్ను వెంటనే ఎడ్మిట్ చేసుకుని, చేయవలసిన తతంగమంతా చేశారనుకో హాస్పిటల్ అధికారులు. కాని, మీ అబ్బాయిని వాళ్ళు వదల్లేదు — అబ్బాయ్, ఊరూ పేరూ తెలియని ఎవర్నో స్పృహలేని స్థితిలో తీసుకొచ్చావు రైటే. ఎమర్జెన్సీ కేసు గనక ఎడ్మిట్ చేసుకున్నాము. రైటే. కాని, కేడెంచి మేలెంచమన్నారు. కనక ఆయనకి స్పృహ వచ్చేదాకా నీ విక్కడుండాల్సిందే అన్నారట. అందుకని రాత్రంతా నన్ను కనిపెట్టుకొని హాస్పిటల్లోనే ఉన్నాడోయ్ ఆదినారాయణ. ఇందాకే నను డిస్‌ఛార్జి చేశారు. ఇద్దరం కలిసే ఇటొచ్చాం. మీ వాడు చేసిన ఉపకారానికి చాలా కృతజ్ఞుణ్ణి. ఎవడో గుడ్ సమరిటన్ అన్నాడే అలాంటి వాళ్ళా కనిపించాడు మీ ఆదినారాయణ. ఎవరు, బాబూ, ఏమిటి అని ఆరాలుతీస్తే, నాకులంవాడేనని తెలిసింది అది కూడా కలిసిరావడం వల్ల ఆలస్యం అవ్వుతం విషమనుకున్నాను. చూడు, వెంకట్రామయ్యా, ఐదులక్షల ఆస్తిపరుణ్ణని తెలిసి కూడా ఒక్కిస్తావా, రెండిస్తావా? అవి బేరాలాడే వారేగాని, అమ్మాయికి నా ఆస్తిలో సగంవాటా రాసిస్తానయ్యా అంటే, నమ్మినవారు లేరు. ఇంతవరకు ఎవ్వరికీ ఏ మాటా ఇవ్వలేదు. ముందు మీ ఇంటికి పదవోయ్ అంటూ హాస్పిటల్ నుండి నేరుగా ఇటే వచ్చాను. తీరా చూస్తే వెంకట్రామయ్య అంటే నీవు గావడం అదీ ఒక అదృష్టం. కాని, మీ అబ్బా యేదో ఘోరం చేసినట్టు మీ రిద్దరూ విరుచుకుపడడం చూసి ఎంతైనా ఆడపిల్ల తండ్రిని గదా, ఏమో, ఏమిటో, ఎరిసిందల్లా బంగారమా? కుర్రాడి అసలు రూపమేమిటోనని మీరుండి కూపీ తీశాను. సినిమాలు చూడడం, సిగరెట్లు కాల్చడం ఈ రోజుల్లో ఒక పెద్ద నేరమా? రాత్రంతా నాతో ఉన్నాడు గనక ఎక్కడో జాగరం చేశా డన్నది కేవలం మీ అపోహ. కాబట్టి, వెంకట్రామయ్యా! అమ్మాయ్, నీ పేరేమిటన్నావు? జానకి గదూ. చూడు, జానకమ్మా, మీరు వెంటనే వీలు చూసుకొని పిల్లని చూసుకోవడాని కోమాటు ఇంటికి రండి. ఉంటా మరి. కలిసితే అతకదంటారు అంతా తాంబూలాలు పుచ్చుకున్నాక''

అంటూ శ్రీహరిరావు చెప్పాడు.

''చిత్తం'' అంటూ నమస్కారం మాత్రంచేయగలిగాడు వెంకట్రామయ్య. అతనితోబాటు జానకికూడా నమస్కరించింది.

''నాన్నా, నేను వారిని ఇంటిదాకా దిగబెట్టి వస్తా'' నంటూ శ్రీహరిరావుని అనుసరించాడు ఆదినారాయణ, కాబోయే పెళ్ళాం పరిచయ భాగ్యం కోసమో, ఏమో!? *

